క్లుప్తంగా

బీజేపీ అనుబంధ సంఘాల కార్యవర్గాల ఏర్పాటు



మాచారెడ్డి : మండల ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పొన్నాల వెంకట్ రెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు బూస సురేష్ ఆధ్వర్యంలో బీజేపీ అనుబంధ సంఘాల కార్యవర్గాన్ని గురువారం ఏర్పాటు చేశారు. ప్రధాన కార్యదర్శులుగా కొడగండ్ల రాజశేఖర్, పుట్టకొక్కుల నర్సింలు, ఉపాధ్యక్షులుగా భరత్ యాదవ్, క్రాంతి కుమార్, పడిగే రమేష్, సాయిరాం గౌడ్, కిషన్ గౌడ్, వేణుగోపాల రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా ఓదేలు, బీజేవైఎం మోర్చా అధ్యక్షుడు రాచర్ల కళ్యాణ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు దుబ్బాక రజిత, ఎస్టీ మోర్చా అధ్యక్షుడు రఘు నాయక్, ఎస్సీ మోర్చా రామస్వామి, మోర్చా అంకం బాల్ చంద్రం, మైనార్టీ మోర్చా మహమ్మద్ షాదుల్, కోశాధికారి బూస ప్రభాకర్, కార్యదర్శులు తిరుపతి,వినోద్ , హరీష్ గౌడ్, నవీన్, మహేష్, రమేష్ తదితరులు ఎన్నికయ్యారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన



నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో గురువారం మండల ప్రత్యేక అధికారి దయానంద్ మధ్యాహ్న భోజనం పరిశీలన చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. ఎంపీడీవో నీలావతి, ఎంపీవో రాము, మండల పీఆర్‌టీయూ అధ్యక్షులు హన్మాండ్లు, విద్యార్థులు ఉన్నారు.

ప్రతిమొక్కనూ బతికించాలి



నస్రుల్లాబాద్(బాన్సువాడ) : హరితహారం కార్యక్రమానికి మొక్కలను అందివ్వాలని మండల ప్రత్యేక అధికారి దయానంద్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఉన్న నర్సరీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నీలావతి, ఎంపీవో రాము, జీపీ కార్యదర్శి రాజేష్, సిబ్బంది శ్రీనివాస్ ఉన్నారు.

అధికారులు అందుబాటులో ఉండాలి



మద్నూర్(జుక్కల్) : వ్యవసాయ పనులు మొదలవడంతో వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలని జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి సూచించారు. మండలంలోని అవాల్‌గావ్, మద్నూర్ శివారులోని పంటలను గురువారం ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బిచ్కుంద ఏడీఏ లక్ష్మీప్రసన్న, ఏవో రాజు, ఏఈవోలు ప్రియాంక, బాజన్న రైతులున్నారు.

అల్లూరి సీతారామరాజు జయంతి



కామారెడ్డి టౌన్ : అల్లూరీ సీతారామరాజు జయంతిని విశ్వహిందూపరిషత్, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని దేవునిపల్లి వద్ద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బజరంగ్‌దళ్ జిల్లా కన్వీనర్ మంచాల రాజు, సహాయకార్యదర్శి వివేకానంద అశోక్, నాయకులు తరున్, శివ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గం



మాచారెడ్డి : మండలంలోని అక్కాపూర్ లో గురువారం మండల శాఖ అధ్యక్షుడు బట్ట రమేష్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. అధ్యక్షునిగా గుండెల్లి యుగంధర్, ఉపాధ్యక్షులుగా బట్ట చిన్న రమేష్, మద్దికుంట సురేష్, ప్రధాన కార్యదర్శిగా గుండెల్లి చంద్రం, కార్యవర్గ సభ్యులుగా బట్ట రవి, గడ్డం నర్సయ్య, దుర్గయ్య ఉన్నారు.

ప్రత్యేకాధికారుల బాధ్యతల స్వీకరణ



లింగంపేట ప్రత్యేకాధికారిగా నియమితులైన డీఈవో రాజును సన్మానిస్తున్న ఉద్యోగులు



జుక్కల్ ప్రత్యేక అధికారి చందర్ నాయక్



బీర్కూర్ ప్రత్యేక అధికారి మైన్స్ ఏడీ నగేశ్



నిజాంసాగర్ ప్రత్యేక అధికారి విజయ్‌భాస్కర్

ఎంపీపీ, ఎంపీటీసీల పదవీ కాలం పూర్తి కావడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ మండలానికి ప్రత్యేకాధికారులను నియమించింది. ఈ సందర్భంగా గురువారం ప్రత్యేకాధికారులు ఆయా మండలాల్లో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం వారు తమ మండలాల పరిధిలో అభివృద్ధి పనులను పరిశీలించారు. సిబ్బందికి సూచనలు సలహాలు అందజేశారు. ప్రత్యేకాధికారులను సిబ్బంది సన్మానించారు.

– సాక్షి నెట్‌వర్క్



బీబీపేటలో ప్రత్యేక అధికారి రమను సన్మానిస్తున్న ఉద్యోగులు



తాడ్వాయి ప్రత్యేక అధికారి రాజారాం



దోమకొండ ప్రత్యేకాధికారి భాగ్యలక్ష్మి



రాజంపేట ప్రత్యేకాధికారి ఎం రోహిత్ రెడ్డి



ఎల్లారెడ్డి ప్రత్యేకాధికారి మన్నె ప్రభాకర్



నస్రుల్లాబాద్ ప్రత్యేక అధికారి దయానంద్



భిక్కనూరు ప్రత్యేకాధికారి రజిత



పెద్దకొడప్‌గల్ ప్రత్యేక అధికారి పి కిషన్



నాగిరెడ్డిపేట ప్రత్యేక అధికారి వీరాస్వామి

ప్రొఫెసర్ కోదండరాంకు వినతి



బాన్సువాడ : ప్రొఫెసర్ కోదండరాంకు గురువారం బాన్సువాడ మండల మలిదశ తెలంగాణ ఉద్యమకారులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఉడుత గంగాధర్ మాట్లాడుతూ మలిదశ ఉద్యమకారులపై నమోదైన కేసుల గురించి కోదండరాంకు విన్నవించామన్నారు. ఈ కార్యక్రమంలో మలిదశ ఉద్యమకారులు గంజివార్ చందు, భీమానాయక్, గైని గంగారం తదితరులున్నారు.

తెలుగు టీచర్లను నియమించండి



మద్నూర్(జుక్కల్) : తెలుగు మీడియం కొనసాగుతున్న పాఠశాలలో మరాఠీ మీడియం ఉపాధ్యాయులున్నారని అధికారులు స్పందించి తెలుగు టీచర్లను గ్రామస్తులు కోరారు. మండల కేంద్రంలోని ఎంఈవో కార్యాలయంలో గురువారం హండెకేలూర్ గ్రామస్తులు తరలివచ్చి వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో గ్రామస్తులు హన్మాండ్లు, విజయ్, సురేష్, పాండురంగ్, సాయిలు, ఈరేశ్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

మైసమ్మ ఆలయంలో పూజలు

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంలోని చిన్నదేమి శివారులోని మైసమ్మ ఆలయంలో గురువారం గ్రామ పెద్దలు ప్రత్యేక పూజలు చేశారు. మాజీ సర్పంచ్ సంజీవులు, వీడీసీ చైర్మన్ మేకల రాజు, రైస్‌మిల్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

14న ఆషాఢమాస బోనాలు



బాన్సువాడ : ఈ నెల 14న బాన్సువాడ శ్రీ కనక దుర్గా దేవి ఆషాఢమాస బోనాల మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు కృష్ణారెడ్డి, మాసాని శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఆలయ కమిటీ సభ్యులు అంజిరెడ్డి, గొల్ల సాయిలు, రుద్రాంగి అశోక్ తదితరులున్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం



మాచారెడ్డి : మండలంలోని చుక్కాపూర్ లక్ష్మీ నృసింహస్వామి ఆలయ అభివృద్ధి కోసం దూలపల్లి గంగస్థాన్‌కు చెందిన వడియాల వెంకట్‌రెడ్డి, శాంతాబాయి దంపతులు గురువారం ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కమలాకర్‌రెడ్డికి రూ. రూ. 30వేలు విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో ఈవో శ్రీధర్‌రావు, సిబ్బంది సంతోష్, అర్చకులు నరసింహాచార్యులు, శ్రీనివాసాచార్యులు, పరందామాచార్యులు, సంజీవచార్యులు ఉన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం



రామారెడ్డిలో విద్యా సంస్థలను బంద్ చేయిస్తున్న విద్యార్థి సంఘం నాయకులు



భిక్కనూరు పోలీసుల అదుపులో బీవీఎం నాయకులు

నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలను నిరసిస్తూ జిల్లావ్యాప్తంగా గురువారం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ విజయవంతమైంది. ఎస్ఎస్‌యూఐ, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, బీవీఎం, బీడీఎస్ఎఫ్ ఏఐఎస్ఎఫ్ నాయకులు బంద్‌లో పాల్గొన్నారు.



జుక్కల్‌లో..



లింగంపేటలో..



జిల్లా కేంద్రంలోని డెయిరీ టెక్నాలజీ కళాశాలలో..

వంతెన స్లాబ్ పనుల పరిశీలన

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని లింగంపల్లికలాన్ గ్రామశివారులో పోచారం ప్రధానకాలువపై చేపట్టిన వంతెన స్లాబ్ నిర్మాణ పనులను గురువారం ఇరిగేషన్ డీఈఈ వెంకటేశ్వర్లు పరిశీలించారు. పోచారం ప్రధానకాలువపై సుమారు రూ. 50 లక్షల నిధులతో చేపట్టిన వంతెన నిర్మాణ పనుల్లో భాగంగా స్లాబ్ వేయగా ఆయన పరిశీలించారు.

దొడ్డి కొమురయ్యకు ఘననివాళి



దొడ్డి కొమురయ్య చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు

కామారెడ్డి అర్బన్ : తెలంగాణ తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా గురువారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సాప శివరాములు, ప్రతినిధులు కొత్తపల్లి మల్లయ్య, దేవేర లక్ష్మి, భూమేష్, గంగారాం పాల్గొన్నారు.

దోమకొండ : మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బీజేపీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, మండల నాయకులు రాజేష్, నరేందర్‌రెడ్డి తదితరులున్నారు.

భిక్కనూరు : రైతాంగ సాయుధ పోరాటయోధుడు దొడ్డికొమురయ్య కుర్మ వర్ధంతిని భిక్కనూరు మండలంలోని పెద్దమల్లారెడ్డిలో కుర్మ చైతన్య సమితి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుర్మ చైతన్య సమితి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల స్వామి, గ్రామ అధ్యక్షుడు చెట్కూరి స్వామి, ప్రతినిధులు రవి, పోచయ్య, కొమురయ్య తదితరులున్నారు.

బాన్సువాడ రూరల్ : దొడ్డి కొమురయ్య వర్ధంతిని గురువారం బాన్సువాడ మండలకేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. కురుమసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పర్వగౌండ, నర్సుగౌండ, రమేశ్ పాల్గొన్నారు.

విద్యార్థుల సంఖ్య పెంచాలి



బాన్సువాడ : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థుల సంఖ్య పెరిగేలా విద్యార్థులను ప్రోత్సహించాలని నోడల్ అధికారి సలాం అన్నారు. గురువారం బీర్కూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన సందర్శించారు. అధ్యాపకుల హాజరు పట్టికను పరిశీలించారు. విద్యార్థుల సంఖ్యను అగిడి తెలుసుకున్నారు. ప్రిన్సిపల్ మోహన్‌రెడ్డి, అధ్యాపకులు పాండురంగ, యాదాగౌడ్ తదితరులు ఉన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన



బాన్సువాడ : బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న పారిశుధ్య పనులను గురువారం ఇన్‌చార్జి కమిషనర్ శ్రీహరి రాజు పరిశీలించారు. పట్టణంలో పలు వార్డులు సందర్శించారు. వార్డుల్లో కొనసాగుతున్న పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు. శానిటేషన్ అధికారి హన్మాండ్లు, సిబ్బంది సతీష్‌లు ఉన్నారు.

ప్రజాసేవతోనే సమాజంలో గుర్తింపు



పట్టణంలో జెడ్పీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డిని సన్మానిస్తున్న ప్రతినిధులు



నిజాంసాగర్‌లో..

రామారెడ్డి(ఎల్లారెడ్డి) : రామారెడ్డిలోని రైతు వేదికలో గురువారం నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో మాజీ ఎంపీపీ దశరథ్‌రెడ్డి, జెడ్పీటీసీ మోహన్‌రెడ్డిని సన్మానించారు.

కామారెడ్డి అర్బన్ : జెడ్పీలో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్, రామారెడ్డి జెడ్పీటీసీ సభ్యుడు మోహన్‌రెడ్డిని కామారెడ్డి రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ అండ్ డెవలపర్స్ అసోసియేషన్(క్రెడా) ప్రతినిధులు సన్మానించారు.

నిజాంసాగర్(జుక్కల్) : జుక్కల్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ యశోద, జెడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మీబాయి, ఎంపీటీసీలను సన్మానించారు.

లింగంపేట(ఎల్లారెడ్డి): ప్రజలకు సేవలు చేస్తామని జెడ్పీటీసీ శ్రీలత అన్నారు. లింగంపేట రైతు వేదికలో ఎంపీడీవో నరేశ్ ఆధ్వర్యంలో సన్మానించారు.

బాన్సువాడ రూరల్ : మండలంలోని తాడ్కోల్ జీపీలో జెడ్పీటీసీ పద్మ, ఎంపీటీసీ ఇందిరను జీపీ ప్రశాంతి, గ్రామస్తులతో కలిసి సన్మానించారు.

మద్నూర్(జుక్కల్) : ఎంపీపీ లక్ష్మీబాయి, జెడ్పీటీసీ అనిత, ఎంపీటీసీ సభ్యులకు ఎంపీడీవో కార్యాలయంలో వీడ్కోలు సభ నిర్వహించారు.



రామారెడ్డిలో..



లింగంపేటలో..



తాడ్కోల్‌లో..



మద్నూర్‌లో..

పాఠశాలల్లో మరమ్మతులు వేగంగా జరగాలి



లింగంపేట(ఎల్లారెడ్డి) : అమ్మ ఆదర్శ పాఠశాల పనులు వేగవంతం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి రాజు సూచించారు. గురువారం ఆయన లింగంపేట మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో చేపడుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులతో మాట్లాడారు. తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ పనులు ఎంత వరకు వచ్చాయని ఆరా తీశారు. మండల విద్యాధికారి రామస్వామి, హెచ్ఎంలు అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు ఉన్నారు.

రైతుల అభిప్రాయాలు కమిటీకి పంపుతాం



బాన్సువాడ : రైతుబంధు, రైతుభీమాపై రైతుల అభిప్రాయాలు సేకరించి క్యాబినేట్ సబ్ కమిటీకి నివేదిస్తామని జిల్లా వ్యవసాయాధికారిణి భాగ్యలక్ష్మి అన్నారు. గురువారం బీర్కూర్ మార్కెట్ కమిటీ ఆవరణలో రైతుల అభిప్రాయాల సేకరణ నిర్వహించారు. పదెకరాలకు రైతులకు రైతుబంధు వర్తించేలా చూడాలని, 59 ఏళ్ల ఉన్న రైతుభీమా వయోపరిమితి 61 ఏళ్లకు పెంచాలని తదితర తీర్మానాలను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అశోక్, ఎంపీపీ రఘు, నాయకులు సందీప్, బస్వారాజ్, రాధాకృష్ణ తదితరులున్నారు.

సంక్షిప్తం

షాదీముబారక్ చెక్కుల పంపిణీ



బాన్సువాడ : బాన్సువాడలో గురువారం షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి పంపిణీ చేశారు. ఆర్డీవో రమేష్ రాథోడ్, తహసీల్దార్ వరప్రసాద్, మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ తదితరులు ఉన్నారు.

ఉపాధిహామీ గ్రామ సభ

నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండలంలోని బస్వాయి పల్లి, అంకోల్, అంకోల్ క్యాంపు, హాజీపూర్, నెమ్లి, మైలారం గ్రామాల్లో ఉపాధిహామీ గ్రామ సభలను నిర్వహించారు. అడిట్ సభ్యులు సేకరించిన వివరాలను చదివి వినిపించారు. ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. ఎంపీవో రాము, ఏపీవో సౌజన్య, జీపీ కార్యదర్శి సాయిలు ఉన్నారు.

లయన్స్ ఆధ్వర్యంలో అల్పాహారం

కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి లయన్స్ క్లబ్ తాత్కాలిక అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది కావేటి వేణుగోపాల్ తన కుమారుడు ఆశ్రిత్ పుట్టిన రోజు సందర్భంగా గురువారం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి వద్ద 180 మందికి అల్పాహారం దానం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ప్రతినిధులు పాత ధర్మరాజు, మచ్చ గంగాధర్, డాక్టర్ పీవీ నరసింహం తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిలో కంటి వైద్యశిబిరం

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ఎల్లారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో గురువారం కంటి శిబిరాన్ని నిర్వహించారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు లయన్స్ క్లబ్ బాన్సువాడ వారి ఆధ్వర్యంలో 67 మందికి కంటి శిబిరం నిర్వహించినట్లు వైద్యులు డాక్టర్ హరికిషన్ తెలిపారు.

తైబజార్ వేలం మళ్లీ వాయిదా

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : నాగిరెడ్డిపేట మండలకేంద్రం గోపాల్ పేట జీపీలో కా ర్యాలయంలో గు రువారం నిర్వహించిన తైబజార్ వేలంపాట మళ్లీ వాయిదా పడింది. గురువారం వేలంపాటకు నలుగురు హాజరయ్యా రు. అయితే తైబజార్ కనీస ధర రూ. 3.90 లక్షలు కాగా ఒ కరు రూ. 2.67లక్షలు మాత్రమే పాడారు. దీంతో వేలాన్ని మరోసారి వాయిదా వేస్తున్నట్లు జీపీ కార్యదర్శి కిష్టయ్య తెలిపారు. ఈనెల 8వ తిరిగి నిర్వహిస్తామన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

మద్నూర్(జుక్కల్) : మండలంలోని దన్నూర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం పంచాయత్ రాజ్ డిప్యూటీ ఈఈ రాఘవేందర్ 40 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్, జామెట్రీ బాక్స్‌లను పంపిణీ చేశారు. హెచ్ఎం ప్రకాశ్, పాఠశాల ఉపాధ్యాయులు ఇర్ఫాన్ ఖాన్, యువకులు భరత్, బాలాజీ, విద్యార్థులున్నారు.